జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శుక్రవారం | 18 | జూలై | 2025 | పేజీలు: 10

## కొత్తూరు కాశన్న కుంట చెరువుకు మహర్దశ

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

మెయింటెనెన్స్ ఫండ్ నుండి 48 లక్షల రూపాయలతో పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

2



## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

2

శంషాబాద్ మండలం పెల్లోని గూడ, అల్లీకోల్ తాండ వద్ద 11 కోట్ల 49 రక్షణ నిధులతో అభివృద్ధి

పనులకు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, వీర్లపల్లి శంకర్






### పేదలకు మంచి చేయాలంటే పదవులే కాదు

# మంచి మనసు ఉండాలి

మహిళా స్వయం సహాయక బృందాలకు మంజూరైన 9 కోట్ల 12 లక్షల రూపాయల వడ్డీ మాఫీ మొత్తాన్ని అందజేసిన స్పీకర్

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే కుటుంబాలతో పాటుగా రాష్ట్రం, దేశం కూడా అభివృద్ధి చెందుతుంది

ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది

భారతీయ సంస్కృతి, సాంప్రదాయంలో మహిళలకు అత్యున్నత స్థానం ఉంది

ప్రతీ ఇంటికి ఇల్లాలే వెలుగు: శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్ ప్రతినిధి, జూలై 17(ప్రజా జ్యోతి): పేదలకు మంచి చేయాలంటే పదవులే కాదు మంచి మనసు కూడా ఉండాలని మీరందరూ ఈ విషయాన్ని గమనించాలని తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. వికారాబాద్ జిల్లా సమీకృత కార్యాలయ భవనంలోని సమావేశ మందిరంలో గురువారం జరిగిన ఇందిరా మహిళా శక్తి సంబురాలు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో శాసనసభ సభాపతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా వికారాబాద్ నియోజకవర్గంలోని మహిళా స్వయం సహాయక బృందాలకు మంజూరైన 9 కోట్ల 12 లక్షల రూపాయల వడ్డీ మాఫీ మొత్తాన్ని స్పీకర్ అందజేశారు. ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.... సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే కుటుంబాలతో పాటుగా, రాష్ట్రం, దేశం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఎర్పడినప్పటి నుండి మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని స్పీకర్ తెలిపారు. ఇందిరా మహిళా శక్తి సంబురాలలో సందర్భంగా పాల్గొన్న మహిళలకు అభినందనలు

..మిగతా 2లో



## సూర్యగిరి ఎల్లమ్మ బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ బోనాల ఉత్సవాల ఏర్పాట్లపై మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం, జులై 17,(ప్రజా జ్యోతి): శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు.మహేశ్వరం నియోజకవర్గంలో తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల గ్రామంలో శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ దేవత బోనాల ఊరేగింపు ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశాన్ని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే రోజుల్లో శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ దేవాలయం అత్యంత ప్రముఖమైన దేవాలయంగా అభివృద్ధి చెందనున్నందున, బోనాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలనిఅధికారులను ఆదేశించారు. విద్యుత్ స్తంభాలు, స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు త్రాగునీరు సరఫరా, ట్యాంకర్లు ఏర్పాటు,సీసీ రోడ్ల నిర్మాణం, పార్కింగ్ సౌకర్యం

..మిగతా 2లో





## మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే అభివృద్ధి

చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

### ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు

చేవెళ్ల జూలై 17(ప్రజా జ్యోతి): మహిళలు ఆర్థిక ప్రగతి సాధించినప్పుడే అభివృద్ధి సాధ్యమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. గురువారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రం కెజీఆర్ గార్డెన్ లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యేకు మహిళలు బొట్టుపెట్టి హారతి ఇచ్చి బోనాలతో స్వాగతం పలికారు. అనంతరం సభా వేదికపై జిల్లా గ్రంథాలయ చైర్మన్

..మిగతా 2లో

## మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి...



ఎలుగంటి మధుసూదన్ రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. నియోజకవర్గ మహిళలకు స్వయం సహాయక ఉపాధి సంఘాలకు వడ్డీ లేని రుణాలు నాలుగు కోట్ల 96 లక్షల రూపాయలను బ్యాంకు రుణాల 41 కోట్ల 10 లక్షల రూపాయలను మహిళ డ్వాక్రా సంఘాలకు ఎమ్మెల్యే చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మహిళలు ఆర్థిక పరిపుష్టిని సాధించేలా ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. స్వయం ఉపాధి కోసం డ్వాక్రా మహిళలు నిర్వహిస్తున్న వ్యాపారాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. మహిళా సంఘాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోడ్పాటు ఎప్పుడు ఉంటుందన్నారు. మహిళా బాగుంటే ఆ కుటుంబం కూడా బాగుపడుతుంది అన్నారు. ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళా శక్తి సాధ్యమవుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధిని సాధించాలని తెలిపారు.అనంతరం ఇందిరమ్మ డ్వాక్రా మహిళామణులను శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళ, డిఆర్డిఏ శ్రీలత, ఎమ్మార్వో కృష్ణయ్య, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, వైస్ చైర్మన్ రాములు, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, డైరెక్టర్ పాండు యాదవ్, మాజీ ఎంపిటిసి రాములు, డిఆర్డిఏ ఏపీడీ, చేవెళ్ల ఇంచార్జ్ డిపిఎం, చేవెళ్ల ఏపీఎం శోభారాణి, మొయినాబాద్ షాబాద్ శంకర్పల్లి నవాబ్ పేట్ ఏపీఎం లు, సిసి లు, వివో ఏలు, మహిళా సంఘాల అధ్యక్షులు, మహిళలు పాల్గొన్నారు.

## సూర్యగిరి ఎల్లమ్మ బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి...

భద్రతా పరంగా పోలీస్ అవుట్‌పోస్ట్ ఏర్పాటు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో తుక్కుగూడ మున్సిపాలిటీ కమిషనర్ వాణి,శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ ఆలయ చైర్మన్ రెడ్డిగళ్ల రత్నం, ఆదిభట్ల ఇన్స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డి, ఎలక్ట్రికల్ విభాగం ఏఈ, మున్సిపల్ డిఈ , ఏఈ దేవాదాయ శాఖ అధికారి , తదితర అధికారులు పాల్గొన్నారు.

## కొత్తూరు కాశన్న కుంట చెరువుకు మహర్దశ

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**మెయింటెనెన్స్ ఫండ్ నుండి 48 లక్షల రూపాయలతో పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే**

**కొత్తూర్, జూలై 17(ప్రజాజ్యోతి):** కొత్తూరు కాశన్నకుంటకు మహర్దశ లభించనుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రకటించారు. గురువారం చెరువు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే శంకర్ స్థానిక మున్సిపల్ చైర్పర్సన్ బాతుక లావణ్య తదితరులతో కలిసి కాశన్న కుంట చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు సుందరీకరణ పనులను అధికారులతో కలిసి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో అధికారులు, ఏఈ రవీందర్ రెడ్డి, డీఈ ప్రతిమ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హరినాథ్ రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ లావణ్య, నందిగామ మండల అధ్యక్షుడు జంగ నరసింహ, నందిగామ మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ, కుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ జగన్,సిద్దాపూర్ శేఖర్ రెడ్డి, కొత్తూరు నర్సింలు, ఎస్సీ సెల్ సురేందర్, అందే మోహన్, , ఎంపీటీసీ శ్రీశైలం,రాయికల్ శ్రీనివాస్, తుపాకుల శేఖర్, అంబటి ప్రభాకర్, కావలి కృష్ణ, లింగారెడ్డిగూడెం అశోక్, ముబారక్,సీతారాం, ప్రేమ్ నాయక్, అంబటి అంజి యాదవ్, మార్గం రాజేష్,కిట్టు, రాణా ప్రతాప్, శివ, అనిల్, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు మంచి చేయాలంటే పదవులే కాదు

# మంచి మనసు ఉండాలి



మొదటి పేజీ తరువాయి...

శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ సంస్కృతి, సాంప్రదాయంలో మహిళలకు అత్యున్నత స్థానం ఉందని, మనం మహిళలను అత్యంత గౌరవించాలన్నారు. అదేవిధంగా ప్రతి ఇంటికి ఇల్లాలే వెలుగని తెలిపారు. ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, పేదలకు 200 యూనిట్ల వరకు కరంటు ఉచితంగా అందుతున్నాయన్నారు. ఇందిరమ్మ ఇళ్లను కూడా మహిళల పేరు మీదనే మంజూరు చేస్తున్నామని, ఇవే కాకుండా మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలనే మంచి ఆశయంతో ప్రజా ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని ఆయన తెలిపారు.

మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు ఇప్పించడం, పెట్రోల్ పంపుల నిర్వాహణ, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్లుల ఏర్పాటు వంటి అనేక వ్యాపారాలను ఏర్పాటు ప్రభుత్వం చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందిరా శక్తి క్యాంటీన్, పాఠశాలలకు ఏకరూప దుస్తుల కుట్టడం వంటి ఆర్థిక లబ్ది కలిగించే పథకాలను కూడా అమలు చేస్తున్నామన్నారు. కోటీ మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని ఉద్దేశంతో సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు మహిళలకు వడ్డీ లేకుండా అందిస్తున్నట్లు ఆయనతెలిపారు. ఈ సందర్భంగా సభాపతికి పెద్ద ఎత్తున మహిళలు బోనాలు, వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా మహిళా సంఘాలకు చెక్కులను, అర్హులైన పేదలకు స్పీకర్ చేతుల మీదుగా రేషన్ కార్డులను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, ఎం.సుధీర్, హెల్ప్ డైరెక్టర్ జాన్సన్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్టీవో సభ్యులు జాఫర్, జిల్లా పౌరసరఫరాల అధికారి సుదర్శన్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు జానకి తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**శంషాబాద్ మండలం పిల్లోని గూడ, అల్లీకోల్ తాండ వద్ద 11 కోట్ల 49 లక్షల నిధులతో అభివృద్ధి**

**పనులకు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, వీర్లపల్లి శంకర్**



**రాజేంద్రనగర్, జూలై 17 (ప్రజా జ్యోతి):** గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పిల్లోనిగూడలో 8.09 కోట్ల నిధులతో అప్రూచ్ రోడ్డు, బ్రిడ్జి,అల్లీకోల్ తాండలో 3.40 కోట్ల నిధులతో బీటీ రోడ్డు పనులకు గురువారం షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణం వల్ల ఎన్నో గ్రామాలకు కనెక్టివిటీ పెరుగుతుందన్నారు. బ్రిడ్జి నిర్మాణం లేనందువలన శంషాబాద్ లోని కూరగాయల మార్కెట్ కు విద్యార్థులు చదువుకోవడానికి పాఠశాలకు కళాశాలకు రావాలంటే కిలోమీటర్ల కొద్ది తిరిగి రావాల్సి వస్తూ ఉండేదని బ్రిడ్జి రోడ్డు నిర్మాణం వల్ల ప్రతి ఒక్కరికి సౌకర్యంగా ఉంటుందన్నారు. ప్రజల అవసరాలకు తగ్గట్టు అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామాల లో మౌలికవసతులు కల్పించేందుకు ఎన్ని నిధులైన కేటాయించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని గ్రామాలలో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి సమస్య లేకుండా చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. శంషాబాద్ మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు త్వరగా నసత ప్రమాణాలు పాటిస్తూ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. గ్రామాలలో ఇంకా మిగిలి ఉన్న అభివృద్ధి పనులు అంచలంచలుగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మెన్ శ్రవణ్ కుమార్ గౌడ్, శంషాబాద్ మాజీ జెడ్పిటిసి నీరటి తన్వీరాజ్, చంద్రారెడ్డి, గుడాల కృష్ణ గౌడ్, రవి నాయక్, కోటేశ్వర్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, నీరటి రాజు, ప్రభాకర్ యాదవ్, ఉమ్లా నాయక్, మురళి గౌడ్, నీళ్ల శ్రీధర్ గౌడ్,రమేష్ యాదవ్, శ్రీకాంత్ గౌడ్, నరసింహ, ఆంజనేయులు, జుర్కి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ బండలో కబ్జా చేసి ఐదంతస్తుల అక్రమ నిర్మాణం

**మాజీ సీఎం రోశయ్య బంధువులమంటూ బెదిరింపులకు పాల్పడుతున్న మహిళ**

**పలుమార్లు ఫిర్యాదు చేసిన జిహెచ్ఎంసి అధికారులు పట్టించుకోవడం లేదు**

**స్థల యజమాని ఖాజా షుజాఉద్దీన్**





**కూకట్ పల్లి, జులై 17 (ప్రజా జ్యోతి) :** చేసింది కబ్జా, చేసేది అక్రమ నిర్మాణం, ఆ పై దివంగత నేత మాజీ సీఎం రోశయ్య బంధువు అంటూ బెదిరింపులకు పాల్పడుతూ ఓ మహిళ నిర్మాణం చేపడుతున్నట్లు బాధితులు మీడియా ముందు తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ రోజు ఎల్లమ్మబండలో బాధితుడైన స్థల యజమాని ఖాజా షుజాఉద్దీన్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే నంబర్ 57 లో తమ కుటుంబానికి చెందిన స్థలంలో రేణిగుంట్ల శ్రీదేవి అనే మహిళ స్థలాన్ని ఆక్రమించి ఐదు అంతస్తుల భవనం నిర్మిస్తున్నదని తెలిపారు. ఆమెకు చెందిన నిర్మాణం అనుమతులు ఆమె స్థల పత్రాలు అన్ని కూడా శంషిగూడ సర్వే నంబర్ 32లో ఉన్న, ఆమె మాఆమె పై, ఆమె చేపడుతున్న నిర్మాణం పై సంబధిత అధికారులకి కలిసి ఫిర్యాదు చేసిన అధికారులు ఎవరూ ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోవటం లేదని ఆరోపించారు. రేణుగుంట్ల శ్రీదేవి తాను మాజీ ముఖ్యమంత్రి దివంతగత నేత రోశయ్య కుటుంబ సభ్యురాలినని, తమను, అధికారులను బెదిరింపులకు గురి చేస్తుందని అన్నారు. శ్రీదేవి చేపడుతున్న నిర్మాణం పై అనుమతులలో, ఆమె స్థల సంబధిత పత్రాలలో, వారికి చెందిన స్థలం సర్వే నం 32లో ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తున్న, ఆమె మాత్రం సర్వే నంబర్ 57లోని తమ స్థలంలో నిర్మాణం చేస్తున్నదని, శ్రీదేవి చూపెడుతున్న పత్రాలలో ఆమె స్థలం సరిహద్దు తూర్పు భాగంలో సర్వే నంబర్ 29 చూపెడుతుండగా, రెవెన్యూ రికార్డ్స్ లలో సర్వే నంబర్ 29 సరిహద్దులు పడమర, దక్షిణంలో సర్వే నంబర్ 57 ఉన్న కూడా అధికారులు గుర్తించటం లేదని, ఆమె పై, ఆమె నిర్మిస్తున్న భవనం పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను విజ్ఞప్తి చేశారు. శ్రీదేవి చేపడుతున్న నిర్మాణం సైతం అక్రమ నిర్మాణం అని, ఆమె తీసుకున్న అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం చేపడుతున్న, జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేసిన, టౌన్ ప్లానింగ్ సిబ్బంది అటువైపు కన్నెత్తి చూడటం లేదని ఆరోపించారు


## కింగ్స్ ప్యాలెస్‌లో ఏఐఎంఐఎం ఆధ్వర్యంలో భారీ ఉద్యోగ మేళ నిర్వహణ



**శేరిలింగంపల్లి, జూలై 17 (ప్రజాజ్యోతి):** మెహదీపట్నం కింగ్స్ ప్యాలస్లో ఏఐఎంఐఎం నాంపల్లి ఆధ్వర్యంలో మూడవ భారీ ఉద్యోగ మేళా నిర్వహణ.నాంపల్లి నియోజకవర్గ ఏ ఐ ఎం ఐ ఎం అధ్వర్యంలో బుధవారం గుడిమల్కాపూర్ మేహదీ పట్నంలోని కింగ్స్ ప్యాలస్లో మూడవ ఉద్యోగ మేళా విజయవంతంగా నిర్వహించబడింది. వివిధ విద్యార్హతలతో అనేక మంది అభ్యర్థులు హాజర య్యారు.ఈ మేళాకు 17,000 పైగా అభ్యర్థులు ఆన్లైన్ రిజిస్ట్రేషన్లు చేసుకోగా,స్పాట్ రిజిస్ట్రేషన్ కోసం భారీగా క్యూలో నిలిచారు.నాంపల్లి ఎమ్మెల్యే మొహమ్మద్ మాజిద్ హుస్సేన్ మాట్లాడుతూ,ఈ మేళాలో 150 సంస్థలు పాల్గొన్నాయని, సుమారు 25,000 ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయనున్నాయని తెలిపారు.ఎంపిక ప్రక్రియను వెంటనే ప్రారంభించి వేగంగా పూర్తి చేస్తామని తెలిపారు.ఇది మాకు మూడవ ఉద్యోగ మేళా. మొదటి మేళ లో 500 మందికి పైగా,రెండొవ మేళ లో 1,100 మందికి రెండవ ఉద్యోగాలు లభించాయి.

ఎంపిక కాలేకపోయిన అభ్యర్థులను నిరాశ పరచకుండా వారిని టి ఏ ఎస్ కె (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్), లైట్ హౌస్ ఇతర స్వచ్ఛంద సంస్థల సహకారంతో తగిన రీతిలో శిక్షణ ఇచ్చి ,తరువాతి ఉద్యోగ మేళాకు హాజరయ్యే అవకాశం ఇవ్వాప డుతుంది అనిఅన్నారు.ఈ కార్యక్రమానికి రెడ్ హిల్స్ కార్పొరేటర్ మోహమ్మద్ అరిఫ్ రిజ్వాన్,హెచ్డీఎఫ్సీ మాజీ ఉపాధ్యక్షుడు మోహమ్మద్ హన్నాన్,ఐటీ నిపుణుడు మోహమ్మద్ జబ్బార్,ఏఐఎంఐఎం సభ్యుడు మోహమ్మద్ ముక్రాం సమన్వయకర్తలుగా పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు



**తిరుమలగిరి జూలై 17 (ప్రజా జ్యోతి)** బోయినపల్లి డివిజన్ పరిధి లోని 11కెవి ఫీడర్లలో చెట్లకొమ్మల కత్తిరింపు,ఫీడర్ల నిర్వహణ పని,11కెవి ఫీడర్లు,డిటిఆర్ లు,ఎబి స్విచ్ అండ్ లైన్,ఎబి స్విచ్ మరమ్మతులు,మిడిల్ ఫేజ్ రైజర్ ఎరెక్షన్,ఎల్ సి లకై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం నిర్దేశి ంచిన సమయాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేయను న్నట్లు బోయినపల్లి ఎడిఈ జి శ్రీకాంత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం10 నుండి11:30 వరకు భూదేవి నగర్ ఏరియాలోని ఎల్ఎన్ కాలనీ గాయత్రి అపార్ట్మెంట్,ప్రుడెన్షియల్ బ్యాంక్ కాలనీ,ఎడబ్ల్యూహెచ్ ఎదురుగా,అంతేకాకుండా ఉదయం10నుండి మధ్యాహ్నం 1వరకు తిరుమలగిరి ఏరియాలోని కనాజిగూడ పరిధిలో తిరుమల నగర్,గ్రీన్ ఫీల్డ్ కాలనీ,కానాజిగూడ,సాయి సాగర్,సాయినగర్ కాలనీ,భూదేవి నగర్,రామ్ రాజ్ నగర్,మడ్ ఫోర్డ్ రోడ్,శంకర్ ఎంక్లేవ్ ,సమతా నగర్,అదేవిదంగా మధ్యాహ్నం 2.30గంటల నుండి 5:30వరకు బోయిన్‌పల్లి కళింగ ఎంక్లేవ్,లెజెండ్ రెసిడెన్సీ,ఎ హెచ్ కె బ్యాంకింగ్ ఆర్ ఆర్ టౌన్ షిప్,నాగిరెడ్డి కాలనీ వల్లబ్ నగర్ పోచమ్మ టెంపుల్,మల్లికార్జున కాలనీ,పివి ఎంక్లేవ్,శ్రీ సత్య రెసిడెన్సీ,వెంకటేశ్వర నివాస్,నాగిరెడ్డి కాలనీ,లక్ష్మీ నగర్ కాలని,మిస్సెస్ హెూం ఈక్వయిట్స్ ఏరియాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని వ్యాపారస్తులు,అనివర్గాల ప్రజలు సహకరిం చాలని డిఈ కోరారు.

## ఎస్ ఆర్ హెచ ఫ్యామిలీ సెలూన్ ను ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





**శేరిలింగంపల్లి,జూలై 17 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లోగల కాంతివనంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ ఆర్ హెచ్ సెలూన్ ను మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, పిఏసీ ఛైర్మెన్, స్థానిక శాసనసభ్యులు అరేఖపూడి గాంధీ,మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,పలువురు ప్రముఖులతో కలిసి ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంతివనంలో నూతన హంగులతో 10వ బ్రాంచ్ ఎస్ ఆర్ హెచ్ ఫ్యామిలీ సెలూన్ ను ప్రారంభించడం ఎంతో శుభ పరిణామమన్నారు.ఈ సెలూన్ దినదినాభివృద్ధి చెందాలని, భవిష్యత్తులో మరిన్ని బ్రాంచ్ లను ప్రారంభించుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా సెలూన్ నిర్వాహకులు విచ్చేసిన అతిథులను శాలువా కప్పి బోకేలతో స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో పలువురుప్రముఖులు,సీనియర్ నాయకులు, సెలూన్ నిర్వాహకులు మాదాసు రమేష్, ఉపేందర్ వారి కుటుంబ సభ్యులు తిరుపతి, సింహాద్రి, బాలు యాదవ్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సర్కిల్ 21 చందానగర్ లో చైన్ మెన్ కరువు ఊపందుకున్న అక్రమ కట్టడాల జోరు



**శేరిలింగంపల్లి, జూలై 17 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని సర్కిల్ 21 చందానగర్ లో విపరీతమైన అక్రమ కట్టడాలు జోరు అందుకున్నవి ఎందువలన అంటే గత నెల 25 06 2025 నాడు అంటే దాదాపు 22 రోజుల క్రితం ఇద్దరు చైన్ మెన్ లు ఒకేసారి పదోన్నతలు చెంది బదిలీ కావడం జరిగింది. వీరి స్థానాలలో ఇంతవరకు ఎలాంటి అధికారులు రాలేరు జోనల్ కమిషనర్ కూడా ఇంతవరకు సర్కిల్ 21 పైన ఆలోచన చేయలేరు అలాగే జోనల్ సి పి కూడా ఇంతవరకు చైన్ మెన్ల గురించి ఆలోచించకపోవడం విడ్డూరం ఎందుకంటే అధికారులు ఏసీపి గాని, టిపిఎస్ లు గాని అనుమతులు లేని అక్రమ కట్టడాల చెంతకు వీరు వెళ్ళలేరు గ్రౌండ్ రిపోర్టు తేలేరు ఇదే అదునుగా అక్రమ నిర్మాణదారులు భారీ ఎత్తుగా అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు జిహెచ్ఎంసి నిధులకు గండి కొడుతున్నారు.తెలంగాణ రాష్ట్రానికి నష్టం ఏర్పడుతుంది కావున నిరంతరం ప్రజల క్షేమమే ఆలోచన చేస్తూ తిరిగే మిద్దెల మల్లారెడ్డి వెంటనే సర్కిల్ 21లో చైన్ మెన్ లను ఏర్పాటు చేయాలని మీడియా ద్వారా అధికారులను కోరుతున్నాడు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

## బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర

### 14 డివిజన్ భవాని కాలనీలో వనమహోత్సవ కార్యక్రమం

### మొక్కలు నాటిన మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర







**రాజేంద్రనగర్, జూలై 17 (ప్రజా జ్యోతి)** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర పిలుపునిచ్చారు.తెలంగాణ ప్రభుత్వం 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఒక మార్పు అభివృద్ధికి మలుపు నినాదం తో చేపట్టిన కార్యక్రమంలో గురువారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 14 వ డివిజన్ భవాని కాలనీలో వన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర కాలనీవాసులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోజురోజుకు వాయు కాలుష్యం విపరీతంగా పెరిగిపోతుందని ప్రతి ఒక్కరు ఇంటికి ఐదు మొక్కల చొప్పున నాటాలన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం వల్ల స్వచ్ఛమైన గాలి ఆక్సిజన్ ను అందించిన వారమవుతామన్నారు. బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో పెద్ద ఎత్తున మొక్కలు నాటి రాష్ట్రంలోనే బండ్లగూడకు పర్యావరణంలో ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో వ్యాపార సముదాయాలలో, వెంచర్ల రోడ్డుకు ఇరువైపులా ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ చంద్రశేఖర్ రెడ్డి, మేనేజర్ పర్వతాలు, డిప్యూటీ ఈఈ యాదయ్య, ఏఈ రాజ్ కుమార్, సూపర్వైజర్లు, సెక్షన్ అసిస్టెంట్లు, వాట్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, ఆర్పీలు, మహిళా సంఘాల ప్రతినిధులు, సానిటరీ జవాన్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గతంలో కనిపించని కబ్జాలు ఇప్పుడు కనిపిస్తున్నాయా

## కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేని బిజెపి

## ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి



**మహేశ్వరం, జులై 17,(ప్రజా జ్యోతి)** గతంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గుర్తుకురాని కబ్జాలు ఇప్పుడు బిజెపి నాయకులకు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కనిపిస్తున్నాయా అని ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ప్రశ్నించారు. ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ అధికారంలో కార్పొరేటర్లు బాధ్యతలు నిర్వహిస్తున్నప్పుడు గుర్తురాని కబ్జాలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కబ్జాలు కనుమరుగైపోయాఅని అనడం ఎంతవరకు న్యాయం ?కార్పొరేటర్లు అధికారంలో ఉన్నప్పుడు పట్టించుకోని నాయకులు ఈరోజు బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేని బిజెపి నాయకులు కుట్ర చేస్తున్నారని ఆయన ఆరోపించారు.బిఆర్ఎస్ పార్టీ గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో కబ్జాలు చేసిన పట్టించుకోని ఇదే నాయకులు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కబ్జాలు అంటూ బిజెపి నాయకులు కుట్రలు చేస్తున్నారని రాఘవేంద్ర రెడ్డి అన్నారు. ఎలాంటి కబ్జాలకు కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహించడం లేదని కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమానికి పాటుపడుతూ ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని ఆయన అన్నారు.


# బోనాల ఉత్సవాల్లో కుటుంబ సమేతంగా పాల్గొన్న టీపీసీసీ కార్యదర్శి యేలిమేటి అమరేందర్ రెడ్డి



**మహేశ్వరం, జులై 17,(ప్రజా జ్యోతి)** ఆషాడ మాసం బోనాల సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపాలిటీ బాలాపూర్ లో బోనాల ఉత్సవాల సందర్భంగా మహంకాళి అమ్మ తల్లి,పోచమ్మ తల్లి,రేణుక ఎల్లమ్మ తల్లి,కట్ట మైసమ్మ తల్లి ని కాంటెస్టెడ్ ఎమ్మెల్యే టీపీసీసీ కార్యదర్శి యేలిమేటి అమరేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో చల్లగా ఉండేలా చూడాలని అమ్మవారిని కోరారు.ఈ కార్యక్రమం లో గోల్కొండ సత్తయ్య, రవీందర్, బాబు,ఎల్లయ్య,అంజయ్య తధితరులు పాల్గుణారు.

# తీరిన హై టెన్షన్ వైర్ల సమస్యకు పరిష్కారం.

## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కలసి కృతజ్ఞతలు తెలిపిన చేగూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు గ్రామ పెద్దలు



**నందిగామ, జూలై 17(ప్రజాజ్యోతి):** చేగూరు గ్రామంలో ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న విద్యుత్ హై టెన్షన్ వైర్ల సమస్యకు ఎట్టకేలకు ఎమ్మెల్యే చొరవతో శాశ్వత పరిష్కారం లభించిందని చేగూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తెలిపారు.విద్యుత్ వైర్ల సమస్యను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో ప్రమాదకరమైన ఈ వైర్లను తొలగించారు.గ్రామస్తులు ఎన్నో ఏళ్లుగా ఈ వైర్ల వల్ల విద్యుదాఘాతాలు,అగ్ని ప్రమాదాల భయంతో జీవించారన్నారు.విషయాన్ని షాద్ నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ చొరవ తీసుకుని,మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ సహకారంతో విద్యుత్ అధికారులతో మరియు విద్యుత్ పనుల కాంట్రాక్టర్ గారితో సమన్వయం చేసుకుని ఈ సమస్యను పరిష్కరించారు.

దీనితో చేగూరు ప్రజలకు సురక్షితమైన జీవనం సాధ్యమవుతుందని, గ్రామస్తుల తరపున షాద్ నగర్ వీర్ల పల్లి శంకర్ ను క్యాంప్ కార్యాలయంలో కలసి కృతజ్ఞతలు తెలిపిన చేగుర్ గ్రామస్తులు మంకాల శ్రీశైలం, ఆవుల శివ శంకర్, ధరూర్ సతీష్ పటేల్, కావాలి భీమయ్య, గునుగుర్తి రాజశేఖర్, కంచె రాజు, అన్నారం శివయ్య, మంకాల రవి, నల్లగాపు నరేందర్, బియ్యని రాజు, బలిజ శివ, కంచ వంశి, అన్నారం బన్ని, మంగలి నరేష్ మరియు గ్రామ పెద్దలు తదితరులు ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపిన వారిలో ఉన్నారు.



# విద్యార్థులకు గాంధీ జీవిత చరిత్ర సినిమా ప్రదర్శన.



**తిరుమలగిరి జూలై 17 (ప్రజా జ్యోతి)** ఎఐసిసి అగ్రనాయకులు,లోక్ సభ పక్ష నేత రాహుల్ గాంధీ సూచనల మేరకు,వైట్ టీ షర్టు ప్రోగ్రాంలో భాగంగా అఖిలభారత యువజన కాంగ్రెస్ ఆదేశానుసారం కంటోన్మెంట్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని రసూల్ పుర,గన్ బజార్ కమ్యూనిటీ హాల్ లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ,విద్యార్థులకు మహాత్మా గాంధీ జీవిత చరిత్ర సినిమాను ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శ్రీగణేష్ హాజరై సినిమా ప్రదర్శనను ప్రారంభించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు విద్యార్థులను సన్మార్గంలో నడిపించే ఇలాంటి వినూత్న ఇతర ప్రదర్శన కార్యక్రమాన్ని చేపట్టిన యువజన కాంగ్రెస్ నాయకుల సేవలు అభినందనీయం అన్నారు.స్వాతంత్ర పోరాటంలో మహాత్మాగాంధీ పాత్ర మరువలేనిదని,అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్రం సిద్ధించేలా కృషిచేసిన ఆయన మహనీయుడని,హింస ద్వారా ఏది సాధ్యం కాదని కేవలం అహింసతోనే ఎటువంటి కార్యం అయినా సాధించవచ్చని నిరూపించిన ఆయన చరిత్రకారుడు అని అన్నారు.ఆయన లాంటి మహనీయుని చరిత్ర భావితరాలకు కూడా తెలిసేలా ఇలాంటి ప్రదర్శనలు ఏర్పాటు చేయడం అభినందనీయమని సంతోషం వ్యక్తం చేసారు.విద్యార్థినీ,విద్యార్థులు ఆ మహాత్ముని బాటలో నడిచి ఉజ్వల భవిష్యత్తుకు మార్గం ఏర్పాటు చేసుకోవాలని,దేశానికి అవసరమైనప్పుడు తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు హైదర్,నాయకులు నరేష్,శాంసన్ రాజు,తౌఫిక్, యాదగిరి,నాగేష్ యాదవ్,సదానంద్,ఆంజనేయులు,సందీప్,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండుగ సందర్భంగా
# సమీక్ష సమావేశం

### కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి జూలై 17 (ప్రజాజ్యోతి): బోనాల పండుగ సందర్భంగా బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని దేవాలయాల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని ఈ రోజు హయత్ నగర్ జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశ కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి మరియు సర్కిల్ కు సంబంధించిన వివిధ డివిజన్స్ కార్పొరేటర్లు మరియు అన్ని శాఖల అధికారులతో కలిసి సమక్ష సమావేశం పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక అని ఆలయాల వద్ద తగిన మౌలిక సదుపాయాలు, రోడ్లు, డ్రైనేజ్, వీధి దీపాలు, తాగునీటి ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని మరియు వర్షాకాలం దృష్ట్యా డివిజన్ లో ప్రతీ చర్య ముందుగానే ప్రణాళికలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా బోనాల ఊరేగింపుల మార్గాల్లో రోడ్ల మరమ్మత్తులు, స్ట్రీట్ లైట్ల ఏర్పాట్లు చేయాలన్నారు. దేవాలయాల వద్ద తాత్కాలిక తాగునీటి కౌంటర్లు మరియు మొబైల్ టాయిలెట్ల ఏర్పాటు చేయాల న్నారు భద్రత పరంగా పోలీస్ శాఖ మరియు జిహెచ్ఎంసి సమన్వయం చేసుకోవాలని అన్నారు. రద్దీ నియంత్రణ కోసం బ్యారికేడింగ్, ట్రాఫిక్ డైవర్షన్లు చేపట్టాలని.

శానిటేషన్, పారిశుధ్య సిబ్బంది సమృద్ధిగా మోహరింపు చేయాలని అన్నారు మరియు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రతి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చింతల అరుణ సురేందర్ యాదవ్, కొప్పుల నరసింహారెడ్డి, కళ్లెం నవజీవన్ రెడ్డి మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## కేర్ హాస్పిటల్స్‌లో అరుదైన ఘనత

### ఒక్క సర్జన్, 8 గంటల్లో 17 కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్సలు



హైదరాబాద్, జూలై 17 (ప్రజా జ్యోతి) : నగరంలోని కేర్ హాస్పిటల్స్‌లో అరుదైన ఘనత నమోదైంది. హాస్పిటల్స్ ఆర్థోపెడిక్, జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీ విభాగం క్లినికల్ డైరెక్టర్, హెచ్ఓడి డాక్టర్ సంజీబ్ కుమార్ బెహెరా ఒకే రోజు ఒకే వేదికపై 17 కీళ్ల మార్పిడి శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు మొత్తం 8 గంటల వ్యవధిలో ఈ శస్త్రచికిత్సలు పూర్తయ్యాయన్నారు. ఇవన్నీ ఒక్క డాక్టరే చేపట్టడం ప్రత్యేకతగా నిలిచిందని, దేశ వ్యాప్తంగా ఉన్న ఆర్థోపెడిక్ కేంద్రాల్లో కూడా ఇటువంటి అధిక పరిమాణ శస్త్ర చికిత్సలు ఒకే సర్జన్ చేయడం చాలా అరుదు అన్నారు. ఈ విజయంతో కేర్ బంజారా హాస్పిటల్స్ క్లినికల్ నాణ్యత, ప్రతిభ, సామర్థ్యాలను మళ్లీ నిరూపించుకుందన్నారు. దేశంలోనే అగ్రశ్రేణి మస్క్యులోస్కెలెటల్ కేర్ అందించే ఆసుపత్రుల సరసన నిలిచిందన్నారు. కేర్ హాస్పిటల్స్ జోనల్ సీఓఓ బిజు నాయర్ మాట్లాడుతూ నాణ్యమైన ఫలితాల కోసం కేర్ బంజారాను ఒక నమ్మదగిన శస్త్రచికిత్స కేంద్రంగా మారుస్తున్నామని తెలిపారు.

## నేడు శేరి సతీష్ రెడ్డి జన్మదిన సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు

### ముఖ్య అతిథి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్ పల్లి ఇంచార్జ్ బండి రమేష్




కూకట్ పల్లి, జులై 17 (ప్రజా జ్యోతి) :కూకట్ పల్లి నియోజకవర్గంలో విశ్వసపాత్ర నాయకుడిగా, ప్రజల నమ్మకాన్ని చూరగొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ పట్టణ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని నేడు అనేక ప్రజాప్రయోజన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కెపిహెచ్బి కల్చరల్, వెల్ఫేర్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఒక ప్రకటనలో తెలిపింది. సుదీర్ఘకాలంగా పార్టీ మారకుండా కాంగ్రెస్ పట్ల నిబద్ధతతో నిలిచిన నాయకుడిగా సతీష్ రెడ్డి, పి.జె.ఆర్ శిష్యరికంలో రాజకీయ అనుభవాన్ని ఆర్జించి, ప్రజల సమస్యల పరిష్కారంలో విశేష పాత్ర పోషిస్తున్నారు. ఆయన పుట్టినరోజును సేవా దినంగా మార్చుకోవడం నాయకుడిగా ఆయన ప్రత్యేకతను ప్రతిబింబిస్తోందని తెలిపారు.

## తెలంగాణ వ్యాప్తంగా సైబర్ మోసాలపై ఎస్‌బీఐ రాష్ట్రవ్యాప్త అవగాహన డ్రైవ్ నిర్వహించింది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

శేరిలింగంపల్లి, జూలై 17 (ప్రజాజ్యోతి): హైదరాబాద్ సర్కిల్, తెలంగాణ వ్యాప్తంగా సైబర్ మోసాలపై ఒక సమగ్ర అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ ప్రచారం విద్యా సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ మరియు కార్పొరేట్ కార్యాలయాలు, మాల్స్, మెట్రో స్టేషన్లు, పార్కులు వంటి అనేక బహిరంగ ప్రదేశాలను కవర్ చేస్తుంది, దీని లక్ష్యం పౌరులకు డిజిటల్ బెదిరి ంపులు మరియు ఆర్థిక భద్రత గురించి అవగా హన కల్పించడం.సైబర్ మోసాలపై అవగాహనను పెంపొందించడానికి మరియు సమాజంలోని అన్ని వర్గాలను లక్ష్యంగా చేసుకోవడానికి ఎస్‌బిఐ యొక్క ప్రొయాక్టివ్ ప్రయత్నాలు జాగ్రత్తగా రూపొందించబడ్డాయి.దాని ప్రభావాన్ని మరింతగా పెంచడానికి, ఎస్‌బిఐ 2025 జూలై 17న కోఠిలోని తన లోకల్ హెడ్ ఆఫీస్ నుండి మూడు మొబైల్ పబ్లిసిటీవ్యాన్‌లను ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ఎస్‌బిఐ హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ (సీజీఎం) ఎస్ రాధాకృష్ణన్, జనరల్ మేనేజర్లు రవి కుమార్ వర్మ,సతీష్ కుమార్ లతో కలిసి నాయకత్వం వహించారు.ఈ వ్యాన్‌లు తెలంగాణ అంతటా విస్తృతంగా పర్యటించి,సైబర్ మోసాలను గుర్తించడం, నివా రించడంపై విలువైన సమాచారాన్ని అంది స్తాయి.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాధాకృష్ణన్ మాట్లాడుతూ... డిజిటల్ ప్రపంచంలో వ్యక్తిగత అప్రమత్తత యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ప్రతి పౌరుడు జాగ్రత్తగా ఉండటమే కాకుండా,వారి ఇళ్ళు మరియు సమాజాలలో వ్యాప్తి చెందడంలో చురుకైన పాత్ర పోషించాలని



ఆయన కోరారు. రాష్ట్రంలో ఏ వ్యక్తి ఆన్‌లైన్ మోసాలు లేదా ఆర్థిక మోసాలకు బలి కాకుండా చూసుకోవడమే ఈ ప్రచారం యొక్క ప్రధాన లక్ష్యం.అవగాహన ప్రజల విశ్వాసానికి తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, విస్తృత జనాభాకు ప్రయోజనం చేకూర్చడానికి తన అవగాహన ప్రయత్నాలు తన కస్టమర్ బేస్‌కు మించి విస్తరిస్తాయని ఎస్ బి ఐ నొక్కి చెప్పింది.ఈ కొనసాగుతున్న కార్యకలాపాలు అవగాహనను పెంపొందించడానికి,మోసాలను నిరోధించడానికి బ్యాంక్ అంకితభావాన్ని ప్రతిబింబిస్తాయి.దాని స్థిరమైన శ్రేష్ఠతకు గుర్తింపుగా,ఎస్ బి ఐ ఇటీవల గ్లోబల్ ఫైనాన్స్, న్యూయార్క్ ద్వారా ప్రపంచంలోని ఉత్తమ వినియోగదారు బ్యాంక్ 2025గా సత్కరించబడింది ఇది దాని కస్టమర్ల శాశ్వత విశ్వాసానికి మరియు బ్యాంకింగ్ శ్రేష్ఠత పట్ల బ్యాంక్ యొక్క దృఢమైన నిబద్ధతకు నిదర్శనం.

## ఆర్.టీ.ఐ ఇన్ఫర్మేషన్ ఇవ్వడంలో జె.ఎన్.టీ.యు.హెచ్ గోప్యం ఎందుకు?

### రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలి

### తెలంగాణ స్కూల్స్, టెక్నికల్ కాలేజెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అయినేని సంతోష్ కుమార్



హైదరాబాద్, జూలై 17 (ప్రజా జ్యోతి) : ఆర్.టీ.ఐ ఇన్ఫర్మేషన్ ఇవ్వడంలో జె.ఎన్.టీ.యు.హెచ్ గోప్యం ఎందుకని, అఫిలియేషన్ ఎన్ని నెలలు పడుతుందని తెలంగాణ స్కూల్స్, టెక్నికల్ కాలేజెస్ అసోసియేషన్(టీఎస్ టీసీఈఏ) రాష్ట్ర అధ్యక్షులు అయినేని సంతోష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. ఇప్పటికే ఈ.ఏ.పీ సెట్ కౌన్సిలింగ్ లో కాలేజీలు ఉన్నాయన్నారు. గత మే నెలలో ఆనగ 31-05-2025 నాడు ఆర్.టీ.ఐ యాక్ట్ ప్రకారంగా ఎఫ్.ఎఫ్.సీ 2025 రిపోర్ట్ ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. దానిపై 11-06-2025 నాడు స్పందించిన జె.ఎన్.టీ.యు.హెచ్ రిజిస్ట్రార్, డీఏఏ డైరెక్టర్ కి వ్రాస్తూఆర్.టీ.ఐ యాక్ట్ ప్రకారంగా అతనికి సమాచారం ఇవ్వాలని తెలియ జేశారన్నారు. కానీ 3-07-2025 నాడు డీఏఏ డైరెక్టర్ స్పందిస్తూ అఫిలియేషన్ ప్రాసెస్ లో ఉన్నది అప్పటివరకు డిస్ క్లోజ్ చేయలేమని సమాధానం చెప్పడం జరిగిందన్నారు. కాలేజ్ లకి అఫిలియేషన్ ఇవ్వకుండా ఈఏపీ సెట్ ఇంజనీరింగ్ కౌన్సిలింగ్ లో ఎలా పెట్టారు? సమాచారాన్ని ఇవ్వకుండా దాచి పెట్టడంలో ఆంతర్యం ఏమిటి?సమాచారం ఇవ్వడని పై అధికారి రిజిస్ట్రార్ చెపుతుంటే డిఏఏ డైరెక్టర్ ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## రాష్ట్ర ప్రజల సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలి

### బాలాపూర్ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న

### మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి




మహేశ్వరం,జులై 17(ప్రజా జ్యోతి) మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ గ్రామంలో జరిగిన ఆషాడమాసం అమ్మవారి బోనాల ఉత్సవాల్లో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజల కష్టాలను తలచుకుంటూ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల్ని నమ్మించి అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం, ఇచ్చిన హామీలను ఒక్కటైనా నెరవేర్చలేదు. ప్రజల్ని మోసం చేయడం కొనసాగిస్తోందని మరోవైపు వర్షాభావంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అమ్మవారి ఆశీస్సులతో వర్షం కురిపించి, రైతులకు ఉపశమనం కలిగించాలని" వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో బాలాపూర్ సీనియర్ నాయకులు ఒంగేటి లక్ష్మీ లక్ష్మారెడ్డి, కళ్లెం ఎల్లారెడ్డి, గుండోజి రఘునందన్ చారి, అత్తాపురం శ్రీనివాస్ రెడ్డి, జూకంటి సురేష్ గౌడ్, తిమ్మిని గిరేష్, మున్నా మామ, వంగేటి అశ్విన్ రెడ్డి, అరవింద్ గౌడ్, హరి గౌడ్, మోర కృష్ణ మహేశ్వరం నియోజకవర్గంలో నుంచి నలుమూలల నుంచి తరలివచ్చిన తదితరులు పాల్గొన్నారు.

## ప్రతినెల అద్దె చెల్లించాల్సిందే

### చెల్లించకుంటే ఇతరులకు దుకాణాలు కేటాయిస్తాం

### ఎస్సీ కార్పొరేషన్ ఈడీ పద్మావతి



చేవెళ్ల జూలై 17(ప్రజా జ్యోతి): ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దుకాణాల అద్దెకు తీసుకున్న యజమానులు అద్దెలు చెల్లించాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ పద్మావతి అన్నారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలో ఎస్సీ కార్పొరేషన్ దుకాణం సముదాయాన్ని జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ పద్మావతి ఐదు దుకాణ సముదాయాలకు సంబంధించిన అద్దెలు చెల్లించడం లేదని పద్మావతి తెలిపారు. ఇందుకుగాను ఐదు దుకాణాల గాను విట్టలయ్య రూ.19000, గంగి యాదయ్య రూ.41,000, రామస్వామి రూ.50,000, ఈశ్వరయ్య రూ.34000, , యాదయ్య రూ.44000 అద్దెలు బకాయిలు ఉన్నాయని వాటిని వెంటనే చెల్లించాలని తెలిపారు. ప్రతినెల ఒక దుకాణానికి రూ.500 చొప్పున అద్దె ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉండగా ఐదు మంది లబ్దిదారులు అద్దెలు చెల్లించడం లేదని స్పష్టం చేశారు. ఈనెలాఖరులోగా అద్దెలు చెల్లించాలని నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. అద్దెలు చెల్లించకపోతే వీటిని రద్దు చేసి మరొకరికి కేటాయిస్తామని పద్మావతి హెచ్చరించారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దుకాణాలు దక్కించుకున్న లబ్దిదారులు వారే నిర్వహించుకోకుండా ఇతరులకు అద్దెకివ్వడం చట్ట విరుద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ అధికారులు ప్రసాద్ యశ్వంత్, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## బ్యానర్ రూపంలో వెలసిన రేవంత్‌రెడ్డి

# ప్రభుత్వ కుంభకోణాలు

### పబ్లిక్ పార్క్ వద్ద వెలసిన బ్యానర్....




తిరుమలగిరి జూలై 17 (ప్రజా జ్యోతి) మారేడుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కంటోన్మెంట్ పార్క్‌లోని టవర్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో జరిగిన ఎ టు జడ్ కుంభకోణాలు అని పేర్కొంటు కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు గురువారం తెల్లవారుజామున పెద్ద బ్యానర్ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు.ఆ బ్యానర్ లో ముఖ్యమంత్రి బావమరిదికి1వెయ్యి137కోట్ల అమృత్ కాంట్రాక్ట్ ,అదేవిధంగా బీర్ సమ్ డిస్టిలరీస్ కు అనుమతులు ఇవ్వడం,చిత్రపురి సొసైటీ కోశాధికారి అనుముల మహానంద రెడ్డి దిండి కాంట్రాక్ట్ షోదా లో జరిగిన 366కోట్ల స్కాం,ఓట్ ఫర్ నోటు కేసులో ఉన్న నిందితులు ఉదయ సింహ,రోహిన్ లు యదేచ్ఛగా ఎవరి అనుమ తులతో విదేశాలలో తిరుగుతున్నారని,ఫార్మా మ్యాక్స్ బీన్ మెడికవర్ వ్యాపారాలలో ప్రమోషన్లు, హైడ్రాకేవలం బ్లాక్మెయిల్ చేస్తు ధనార్జనే ధ్యేయంగా పేద,ధనికుల నిర్మాణాలు కూలగొట్టడానికి మాత్రమే ఏర్పాటు చేసారని,షోధా కు దిండి కాంట్రాక్ట్ 366కోట్లు,ఈస్ట్ ఇండియా కంపెనీ మేఘాకు కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ఫ్లై యాష్ స్కాం దక్కిం దని ఇది 4వ నగర భూ కుంభకోణం అని,జగదీష్ అనుముల స్వచ్ఛ బయో తో 1000కోట్ల ఒప్పందం అని,లగచర్లలో అధాని సిమెంటు ఫ్యాక్టరీ యాజమాన్యంతో రహస్య ఒప్పందం చేసుకొని కొడంగల్ సిమెంట్ ప్లాంట్ రైతులను కొట్టడం,జైలులో పెట్టడం,వేధింపులకు గురిచేయడం,అదేవిదంగా మూసీ నది పరివాహక ప్రాంతం అభివృద్ధి పేరిట1లక్ష50వేల కోట్లు దుర్వినియోగం,10వేల కోట్లకు పైగా హెచ్ సి యు లో ప్రకృతి విధ్వంసం,ఖురేషి మిస్ ఇంగ్లాండ్ వివాదం,రాఘవ కన్స్ట్రక్షన్ లకు కాంట్రాక్టులు,ఎస్ ఎల్ బి సి టన్నెల్ కుప్పకూలడం,అదేవిధంగా సుంకిశాల సైతం కుప్పకూలడం,తిరుపతి రెడ్డి రియల్ ఎస్టేట్ వివిఐపి స్థితి యుఆర్ఎస్ఎ లో నకిలీ పెట్టుబడులు,వెంకటేష్ ఖని బొగ్గు గనిని షోదా సంస్థకు అప్పనంగా కట్టబెట్టడం,వాల్ష్ కర్రా నకిలీ పెట్టుబడికి సహకరించడం,సోషల్ మీడియా వినియోగదారులపై పోలీసులు పెట్టిన తప్పుడు కేసులను ఎత్తి వేయాలని,యంగ్ ఇండియా నిధులు దుర్వినియోగం అని ఆ గోడప్రతిలో పొందు పరచడంతో అటుగా వెళుతున్న ప్రతిఒక్కరు ఆ గోడ ప్రతిని చదివి మరి విస్మయం వ్యక్తం చేస్తు వెళ్తున్నారు.అంతేకాకుండా త్వరలో మరికొన్ని స్కాం లు బయటపెడతామని ఆ బ్యానర్ లో పేర్కొనడం చర్చనీయాంశంగా మారింది.అకస్మాత్తుగా నగరంలో ఇలా గోడప్రతులు వెలువడడంతో నగరంతో పాటు రాష్ట్రం నలుమూలల ఇదే అంశంపై స్థానికులు చర్చించుకుంటున్నారు.అయితే సమాచారం అందుకున్న కంటోన్మెంట్ బోర్డు అధికారులు సిబ్బంది అక్కడికి చేరుకొని ప్రభుత్వాలు ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా వెలిసిన బ్యానర్ ను తొలగించారు.అయితే ఈ బ్యానర్ ను కచ్చితంగా బిఆర్ఎస్ పార్టీ కి చెందిన వారే వేశారని స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు.

## స్వచ్ఛ్- సర్వేక్షన్‌లో మణికొండ మున్సిపాలిటీ 7వ ర్యాంకు

### సమిష్టి కృషివల్లే రాష్ట్రస్థాయిలో మణికొండ మున్సిపాలిటీ 7వ ర్యాంకు

### మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్

రాజేంద్రనగర్, జూలై 17 (ప్రజా జ్యోతి ) సమిష్టి కృషివల్లే రాష్ట్రస్థాయిలో మణికొండ మున్సిపాలిటీ 7వ






ర్యాంకు సాధించడం జరిగిందని మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్ అన్నారు.స్వచ్ఛ సర్వేక్షన్ 2024- 25 కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛ సర్వేక్షన్ చేపట్టిన సర్వే కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీకి 7వ ర్యాంకు నిలిచింది.

ఈ సందర్భంగా మాట్లాడుతూ మణికొండ మున్సిపాలిటీ అభివృద్ధి స్వచ్ఛత విషయంలో మున్సిపల్ సిబ్బంది ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయడం వల్లే రాష్ట్ర స్థాయిలో ర్యాంకు రావడం జరిగిందన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి ఒక్కరు తడి చెత్త పొడి చెత్త వేరు చేసి మున్సిపాలిటీ నుంచి వచ్చే చెత్త ఆటోలో మాత్రమే వేయాలన్నారు. చెత్త



ఎక్కడపడితే అక్కడ వేయకూడదు అన్నారు బహిరంగ ప్రదేశంలో చెత్త వేస్తే జరిమానా విధించడం జరుగుతుందన్నారు. వ్యాపార సముదాలలో కూడా తడి చెత్త పొడి చెత్త రెండు బాక్సులు ఏర్పాటు చేసి దానిలోని చెత్తను మున్సిపాలిటీ బండ్లలో వేసి స్వచ్ఛ మున్సిపాలిటీకి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. రాబోయే రోజుల్లో మణికొండ మున్సిపాలిటీని రాష్ట్ర స్థాయిలో స్వచ్ఛ సర్వేక్షన్ లో మొదటి ర్యాంకు సాధించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు.

## ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన

# పథకం అమలు చేయాలి

**జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారికి వినతి పత్రం అందజేసిన ఫసల్ బీమా లేక నష్టపోతున్న నేదునూరు రైతుల**

**మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంతా ప్రభాకర్ రెడ్డి**

**కందుకూరు మండల కోఆర్డినేటర్ యండి అఫ్జల్ బేగ్**



మహేశ్వరం, జులై 17,(ప్రజా జ్యోతి) ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం అమలు చేయాలని మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంతా ప్రభాకర్ రెడ్డి అన్నారు. మాజీ కందుకూరు మండల వైస్ ఎంపీపీ గంగుల శమంతాప్రభాకర్ రెడ్డి, ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి, జిల్లా వ్యవసాయ ఆదికారి ఉషకి పీయం ఫసల్ బీమా యోజన పథకం ఈ ఖరీఫ్ సీజన్ నుండి అమలు చేయాలనీ నేదునూరు గ్రామ రైతులతో కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో వైస్సార్ హయాంలో గ్రామ మండలం యూనిట్ గా పంటల భీమా ఉండటం వాళ్ళ అతివృష్టి, అనావృష్టి, వనగండ్ల వాళ్ళ పంటలు ఎండిన, పాడైపోయిన పంట నష్ట పరిహారం వస్తుంది అనే ధీమాతో రైతులు దైర్యంగా ఉండేవారు.

2019 లో కేంద్రం ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ బీమా యోజన నుండి రాష్ట్ర ప్రభుత్వం వైదొలగడం వల్ల రైతులు నష్ట పోతున్నారు, కావున ఇప్పుడైనా త్వరగా ఫసల్ భీమా యోజన ప్రారంభించలని కోరారు. ఈ కార్యక్రమం లో కందుకూరు మండల్ కోఆర్డినేటర్ యండి అఫ్జల్ బేగ్, సొసైటీ డైరెక్టర్ సాదా పాండురంగ రెడ్డి,మాజీ ఎంపీటీసీ ఉన్ని వెంకటయ్య, మండల్ కిసాన్ సెల్ అధ్యక్షులు గంగుల సురేందర్ రెడ్డి నాయకులు అంకగల్ల బాలయ్య, అంకగల్ల జగన్,గంగుల వెంకట్ రెడ్డి,బద్దుల బుచ్చయ్య,మసన్నగారి వెంకట్ రెడ్డి, మర్ల ఆంజనేయులు యాదవ్, రైతులు కందుల మత్యాస్ రెడ్డి, మద్ది రామ్ రెడ్డి, యారం చిన్నప్ రెడ్డి, నారమోని మల్లయ్య,బద్దుల పోష య్య,బాత్క జంగయ్య కన్నయ్య రాములు, నారమోని యాదయ్య,ఆర్ల జంగయ్య, బద్దుల సత్తయ్య ,వంగూ రి యాదయ్య, వంగూరి రాములు, వంగూరి యాదయ్య, నారమోని శ్రీశైలం,దుర్గం జంగయ్య, కన్నయ్య రాములు, రంగని నర్సింహా,అంకగల్ల శ్రీను,రంగని బాలకృష్ణ, బిక్షపతి, దుడ్డుగోపాల్, పస్పుల రామచంద్రయ్య, కన్నయ్య గారి చెన్నయ్య,బద్దుల రాజు, బద్దుల జైపాల్ నేదునూరు గ్రామ రైతులు పాల్గొన్నారు



## బోనాల పండుగ పోస్టర్‌ను ఆవిష్కరించిన టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి

మహేశ్వరం, జులై 17,(ప్రజా జ్యోతి) మహేశ్వరం నియోజకవర్గం జిల్లెలగూడలోని వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో బోనాల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని బోనాల పండుగ పోస్టర్ ను ప్రభుత్వ సలహాదారుడు అర్కల వేణుగోపాల్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిద్ధల శ్రీశైలం, నర్సింహ యాదవ్,సామిడి గోపాల్ రెడ్డి, సురేందర్ రెడ్డి, ధనరాజ్ గౌడ్,గోడ కళ్యాణ్ యాదవ్, బాలకృష్ణ, రవీందర్, పద్మా, అరుణ తదితరులు పాల్గొన్నారు.



## గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌లో చోటు సాధించిన సంపంగి గ్రూప్

బంజారాహిల్స్,జులై17(ప్రజాజ్యోతి) : రియల్ ఎస్టేట్ రంగంలో, ప్రకృతి వ్యవసాయంలో, హాస్పిటాలిటీ రంగంలో ఆరేళ్లుగా అనేక రికార్డులు సృష్టిస్తున్న సంపంగి గ్రూప్ తాజాగా మరో అరుదైన అద్భుతమైన ఘనతను సాధించిందని ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అసాధ్యం అనుకున్న ఖర్జూర పంటను సాగుచేస్తూ, తమ సంస్థలో ప్లాట్స్ కొనుగోలు చేసినవారికి ప్రకృతి వ్యవసాయం ద్వారా తిరిగి ఆదాయాన్ని, ఆరోగ్యాన్ని, ఆనందాన్ని ఇవ్వడం అనేది అరుదైన, అనితర సాధ్యమైన ఘనత. అందుకే ఈ అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన సంపంగి గ్రూపును అభినందిస్తూ గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సంపంగి గ్రూపు సంస్థ పేరును రికార్డుల్లోకి ఎక్కించింది. గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించిన సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు సంపంగి గ్రూప్ సంస్థను అభినందించారు ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం చేస్తూ ఆదర్శంగా నిలిచారు సంపంగి గ్రూపు సంస్థ అధినేత డాక్టర్ రమేష్ గారు. వారు కనుగొన్న కొన్ని పరిశోధనలకు సంబంధించి గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో వారి పేరు నమోదు కావడం అనేది ఈరోజు మన ప్రాంత వాసులు అందరికీ కూడా గర్వకారణం.

గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానం కావాలంటే చాలా కష్టతరమైన సాధన. ఈ రంగంలో అన్నా హజారే తర్వాత రమేష్ గారికి ఈ అవార్డ్ ఇవ్వటం అనేది ఒక గొప్ప అనుభవం. వారి కుటుంబ సభ్యులందరికీ, సంపంగి గ్రూప్ కి సంబంధించిన ఉద్యోగులందరికీ గర్వ కారణం. మన రాష్ట్రానికి గాని, దేశానికి సంబంధించి రేపు రాబోయే కాలంలో రైతు సోదరులు అందరు కూడా ఈ తరహా వ్యవసాయం చేసి లాభాలతో పాటు మంచి ఆరోగ్యాన్ని పొందే విధంగా వ్యవసాయాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరుతున్నామన్నారు.



## బీఆర్ఎస్ గూటికి చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు

**మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి సమక్షంలో చేరిక.**



మేడిపల్లిజులై17 (ప్రజాజ్యోతి) :పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ పరిధిలోని బీజేపీ, కాంగ్రెస్ పార్టీ లకు చెందిన సుమారు 20 మంది నాయకులు 3వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోనేటి వెంకట్ ఆధ్వర్యంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ ఎడవెల్లి రఘువర్ధన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన నాయకులకు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సాయిప్రియ నగర్ కాలనీ బీజేపీ నాయకులు అమర్ పటేల్ తో పాటు నాగరాజు రావు, ప్రశాంత్, మహేష్, ఆంజనేయులు పటేల్, సంతోష్, లక్ష్మారెడ్డి, అబ్దుల్, భాస్కర్, శంకర్, అశోక్, రవికాంత్, సునీల్ రామిరెడ్డి, గౌస్ భాయ్, కిషోర్, టింకు, శామ్యూల్, జోసెఫ్, రవితో పాటు తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షుడు పైళ్ల ప్రభాకర్ రెడ్డి, 4వ డివిజన్ అధ్యక్షులు యసారం శ్రీనివాస్, 2వ డివిజన్ అధ్యక్షులు బాల్ రాజు, 3వ డివిజన్ జనరల్ సెక్రటరీ పింగళి జోగిరెడ్డి, రెండవ డివిజన్ యూత్ అధ్యక్షుడు కిరణ్ నాయక్, 2వ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వరికల శ్రీనివాస్ అత్యధిక సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఏ.జె. ఫోటోగ్రఫీ షాప్ ప్రారంభించిన తుంగతుర్తి రవి



మేడిపల్లి జులై17(ప్రజా జ్యోతి) :పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని విష్ణుపురి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏ.జె. ఫోటోగ్రఫీ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి షాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా యాజమాన్య సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ ఇది యువత కోసం ఒక మంచి అవకాశంగా నిలుస్తుందని, వారి క్రియేటివిటీకి మార్గం వేయాలని ఆకాంక్షిస్తున్నాను అని తెలిపారు. కొత్తగా ప్రారంభమైన ఫోటోగ్రఫీ షాప్ యజమాని అజయ్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో వివిధ పార్టీ ల నాయకులు, వారి కుటుంబ సభ్యులు, స్నేహితులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

**చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి**

**ఎంజి ఫుడ్ కోర్ట్ 3 వ వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ ఎంపీ, రంజిత్ రెడ్డి**






**చేవెళ్ల జూలై 17(ప్రజా జ్యోతి):** ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించాలని చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి అన్నారు. గురువారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని ఎంజి ఫుడ్ కోర్ట్ 3 వ వార్షికోత్సవంలో చేవెళ్ల నియోజకవర్గ ఇన్చార్జ్ భీమ్ భరత్ తో చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలకు నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని అందించి ప్రజల మన్ననలు పొందాలని నిర్వాహకులకు సూచించారు. గత మూడు సంవత్సరాలుగా చేవెళ్ల ప్రజలకు నాణ్యమైన మంచి సర్వీసును అందిస్తున్న ఎంజి ఫుడ్ కోర్ట్ నిర్వాహకులను అభినందించారు. ఎంజి ఫుడ్ కోర్ట్ ఇలాగే ప్రజల మన్ననలు పొంది భవిష్యత్తులో మరింత ముందుకుసాగాలని వారు ఆకాంక్షించారు. 3 వ వార్షికోత్సవం సందర్భంగా ప్రతి ఆహారంపై ప్రజలకు 40 రాయితీ కల్పించారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యుడు సింపుల్ సత్యనారాయణ, ఎంజి ఫుడ్ కోర్ట్ నిర్వాహకులు ఎండి అంజద్, ఎండి అజస్, మాజీ యూత్ అధ్యక్షుడు పెంటారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి.

**మండల పంచాయతీ అధికారికి వినతి పత్రం సమర్పించిన ఫీల్డ్ అసిస్టెంట్లు.**

**రివ్యూ మీటింగ్ బైకట్ చేసిన ఫీల్డ్ అసిస్టెంట్లు,**



**ధారూర్ జులై 17(ప్రజా జ్యోతి)** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు,టెక్నికల్ అసిస్టెంట్లకు గత మూడు నెలలుగా వేతనాలు పెండింగ్ లో ఉన్నాయి.వేతనాలను వెంటనే విడుదల చేయాలని గురువారం నాడు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండల పంచాయతీ అధికారి షఫీ ఉల్లా ఖాన్ కు వినతి పత్రం సమర్పించారు.సంబంధిత అధికారులు రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయగా ఫీల్డ్ అసిస్టెంట్లు మీటింగ్ ను బైక్ కట్ చేశారు.మూడు నెలలుగా వేతనాలు అందక పోవడంతో కుటుంబ పోషణ భారమైందని మానసిక వేదనకు గురవుతున్నామని మా పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని మండల ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లు కోరారు.సంబంధిత అధికారులు చొరవ తీసుకొని పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# దినదినాభివృద్ధి చెందుతున్న శంకర్ పల్లి మండలానికి మరిన్ని మౌలిక సదుపాయాలకు కృషి చేస్తాం

**రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్. మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**శంకర్ పల్లిబీ జూలై 17 (ప్రజా జ్యోతి)** హైదరాబాదుకు అతి సమీపంలో ఉన్న శంకర్ పల్లి మండలంలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఎన్ని నిధులైన అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య లు అన్నారు. గురువారం మండలంలోని దొం తాన్ పల్లి గ్రామంలో 20 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. అలాగే 10 లక్షలతో





నిర్మించనున్న యూత్ బిల్డింగ్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఇంకా మరెన్నో అభివృద్ధి పనులు శంకర్ పల్లి మండలంలో చేపడతామని చెప్పారు. అనంతరం గోపులారం మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్ గృహప్రవేశానికి హాజరై శ్రీనివాస్ నిర్మించిన ఎస్వీఎంసీ హాస్టల్ భవనాన్ని ప్రారంభించారు. ఆయా పరిసరాల్లో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డి వెంకట్ రెడ్డి, టీపీసీసీ సెక్రెటరీ ఉదయ మోహన్ రెడ్డి, శంకర్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి. జనార్ధన్ రెడ్డి, శంకర్ పల్లి మాజీ సర్పంచ్ ఎస్ ప్రవీణ్ కుమార్, గోపులారం దొంతంపల్లి మాజీ సర్పంచ్





లు పొడవు శ్రీనివాస్, అశ్విని సుధాకర్, చేవెళ్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోత్కుపల్లి మహిపాల్ యాదవ్, నాయకులు చేకూర్త గోపాల్ రెడ్డి, సామయ్య, ఎంపీడీవో. వెంకయ్య గౌడ్, ఏపీఓ. నాగభూషణం నాయకులు పాల్గొన్నారు.

## హయత్‌నగర్‌లో త్వరలో శ్రీనివాస ఎంటర్ ప్రైజెస్ పెయింట్ వరల్డ్ ప్రారంభోత్సవం



**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 17 (ప్రజా జ్యోతి)** హయత్ నగర్ విజయవాడ జాతీయ రహదారి నీలాద్రి హాస్పటల్ ప్రక్కన త్వరలో శ్రీనివాస ఎంటర్ప్రైజెస్ బిర్లా ఓపస్ పెయింట్స్ వరల్డ్ త్వరలో ఘనంగా ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని నిర్వాహకులు ఎన్.మధుసూదన్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన స్థానిక పెయింటర్స్ తో సమావేశాన్ని ఏర్పాటు చేసి తమ బిర్లా ఓపస్ పెయింట్స్ ఉత్పత్తుల గురించి వారికి వివరించారు. ఆదిత్య బిర్లా కంపెనీ అన్ని రకాల ఉత్పత్తులను అందజేస్తూ కస్టమర్ల ఆదరాభిమానాలు చూరగొంటుందని ఈ క్రమంలో బిర్లా ఓపస్ పెయింట్స్ తో సంవత్సర కాలం నుండి మార్కెట్లో అడుగుపెట్టి తమ నాణ్యమైన పెయింట్స్ ఉత్పత్తులతో దూసుకుపోతూ విజయదుందుభి మోగిస్తుందన్నారు. మంచి క్వాలిటీతో మెరుగైన మైలేజీ, ఎక్కువ ఏరియాతో రావడం జరుగుతుందని,10 లీటర్ పెయింట్స్ తో రెండు లీటర్ల పెయింట్ ఉచితంగా రావడం జరుగుతుందన్నారు. హయత్ నగర్ పరిసర ప్రాంతాల కస్టమర్లు ఒక్కసారి తమ షోరూమ్ కు విచ్చేసి తమ ఉత్పత్తులను పరిశీలించాలన్నారు.కస్టమర్ల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే తమ సంస్థ ముఖ్య ఉద్దేశం అన్నారు. అందరికీ అందుబాటు ధరల్లో నాణ్యతతో కూడిన పెయింట్స్ ఉత్పత్తులను కస్టమర్లకు అందించినప్పుడే కస్టమర్లు నమ్మకాన్ని పెంచుకుంటారని, అందుకే తాము నాణ్యతతో కూడిన ఉత్పత్తులను అందిస్తున్నామన్నారు. కస్టమర్ల ఆదరాభిమానాలు చూరగొనేందుకు త్వరలోనే శ్రీనివాస ఎంటర్ప్రైజెస్ ఘనంగా ప్రారంభించడం జరుగుతుందని మధుసూదన్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ పెయింటర్ యూనియన్ అధ్యక్షులు సుక్క. వెంకటేష్, సంయుక్త కార్యదర్శి శాగంటి. ప్రభాకర్, కోశాధికారి కృపాటి యాదగిరి, దండెం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ బోర్డుకు స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు.




**తిరుమలగిరి జులై 17 (ప్రజా జ్యోతి)** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పాలవర్గానికి స్వచ్ఛ సర్వేక్షణ్ 2024,2025 అవార్డును భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము,కేంద్ర గృహ నిర్మాణం పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ సమక్షంలో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డి మధుకర్ నాయక్,బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద,జాయింట్ సిఈఓ పల్లవి విజయవంశీ,హెల్త్ సూపరింటెండెంట్ ఎం దేవేందర్ లు అందుకున్నారు.ఈ సందర్భంగా సిఈఓ,బోర్డు సభ్యురాలు మాట్లాడుతు ఈ అవార్డు కేవలం అవార్డు కాదని కంటోన్మెంట్ ప్రాంత నివాసితులు,అధికారులు,సిబ్బంది సమిష్టి కృషికి గుర్తింపు అని పేర్కొన్నారు.ఇలాంటి గొప్ప గౌరవాన్ని సాధించడంలో తమ బాధ్యతలను నిజాయితీగా నెరవేర్చిన కంటోన్మెంట్ అధికారులు,సిబ్బందికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేసారు.నిరంతర కృషి,పరిశుభ్రత పట్ల నిబద్ధత,సమాజ స్ఫూర్తి ఈ విజయాన్ని సాధించేందుకు దోహదపడ్డాయని పేర్కొన్నారు.ఈ విజయం కంటోన్మెంట్ బోర్డులో నివసించే ప్రజలందరికీ ప్రేరణగా ఉండాలని,ఈ ప్రయాణం ఇక్కడితో ముగియలేదని,కంటోన్మెంట్‌ను మరింత పరిశుభ్రంగా,పర్యావరణ అనుకూలంగా మార్చడానికి అందరు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ విజయం కేవలం ప్రారంభం మాత్రమేనని సిబ్బంది నుండి పౌరుల వరకు ఈ అద్భుతమైన గౌరవానికి దోహదపడిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు.

## యెన్కెపల్లి రైతులకు న్యాయం జరిగింతే వరకు

# బీజేపీ పోరాటం ఆగదు

### బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు చేవెళ్ల మహేందర్



మొయినాబాద్: జూలై 17 (ప్రజా జ్యోతి ) యెన్కెపల్లి లోని ప్రభుత్వ భూమిలోని సర్వే నంబర్ 180లోని 99 ఎకరాల 14 గుం టల భూమిలో అదే గ్రామానికి చెందిన రైతులు 70 ఏళ్ల నుంచి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని గోశాల ఏర్పాటుపై ఉన్నట్టుండి వారి నుంచి భూములను గుంజుకోవడం సరికాదని తెలంగాణ బీజేవైఎం రాష్ట్ర చేవెళ్ల మహేందర్ సూచించారు. యెన్కెపల్లి రైతులకు బీజేపీ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. వారికి న్యాయం చేయాలని ఉద్దేశంతో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్.రత్నం, మొయినాబాద్ బీజేపీ



మండల అధ్యక్షుడు దారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అధ్వర్యంలో యెన్కెపల్లి లో గోశాల స్థలంలో గత 11 రోజులుగా నిరసన చేస్తున్నారని పేర్కొన్నారు. గోశాలకు తాము వ్యతికేమం కాదని సాగుకు పనికిరాని ప్రదేశాల్లో ఏర్పాటు చేస్తే సంపూర్ణ మద్దతు ఉంటుంది హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు సికిందర్, ఈశ్వర్, విఘ్నేష్, పాటు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కంజర్ల ప్రకాష్, షాబాద్ కిషన్, మొయినాబాద్ మండల బీజేపీ అధ్యక్షుడు దారెడ్డి చంద్రశేఖర్, సుధీంద్ర పంతులు, ప్రశాంత్ గౌడ్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. పలువురు నాయకులు కార్యకర్తలు ఉన్నారు

## దూసకల్ గ్రామంలో ధూమ్ ధాం బోనాల పండుగ

### హాజరైన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి





నందిగామ, జూలై 17(ప్రజాజ్యోతి): ఆషాఢ మాసం పురస్కరించకుని తన స్వగ్రామం ఫరూఖ్ నగర్ మండలం దూసుకల్ గ్రామంలో ధూమ్ దాంగా బోనాలు జరిగాయి. పోచమ్మ తల్లీ బోనాలను దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఆయన వెంట షాద్ నగర్ మాజీ మున్సి పల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, చందు యాదవ్, యదయ్య, గోపాల్ నాయక్, ఫయిజ్,ఆంజనేయులు గౌడ్, నందు గౌడ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ కూరగాయల మార్కెట్ అధ్యక్షునిగా మహేందర్ ముదిరాజ్ ఎన్నిక



రాజేంద్రనగర్, జూలై 17 (ప్రజా జ్యోతి)రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని కూరగాయల మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక గురువారం శంషాబాద్ లోని కూరగాయల మార్కెట్ లో జరిగింది. శంషాబాద్ కూరగాయల మార్కెట్ నూతన అధ్యక్షుడిగా మహేందర్ ముది రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ ముదిరాజ్, కార్యదర్శిగా శ్రీనివాస్, కోశాధికారిగా శివ ముదిరాజ్ లను సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి కూరగాయల మార్కెట్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. కూరగాయల మార్కెట్ కు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేస్తామన్నారు. మార్కెట్లో రైతులకు వినియోగదారులకు ఎలాంటి ఇబ్బంది అసౌకర్యం కలిగిన తనకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

## ఘనంగా మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు

### ఆర్గనైజర్ సంతోష్ కుమార్ శివకుమార్



ఎల్బీనగర్ జూలై 17 ప్రజా జ్యోతి ప్రతినిధి మహారాజ్ గంజ్ గౌలి గూడ బోనాలను ఘనంగా నిర్వహించినారు మహంకాళి అమ్మవారి బోనాల జాతరల్లో వివిధ రాజకీయ నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆర్గనైజర్ సంతోష్ కుమార్ శివకుమార్ మాట్లాడుతూ మా తాతలు తల్లిదండ్రుల నుండి సుమారుగా 70 సంవత్సరాల నుండి ఈ బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించుచున్నాము అప్పటినుండి మా కాలనీ వాసులపై అమ్మవారి అనుగ్రహం ఎంతో ఉంటుందని తెలియజేశారు

భక్తులతో కలిసి అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా స్థానికులతో మమేకమై సంబరాల్లో పాల్గొన్న , తెలంగాణ సాంస్కృతిక విలువలకు బోనాలు ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. రాష్ట్రంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అష్టైశ్వర్యాలు కలగాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఊరేగింపులు ఉజ్జాయిని జ్యోతిష్యము పోతురాజుల ఆటలు డిజె డాన్స్ లతో ఎంతో ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో అనేక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## 75 కోట్లతో గడిసింగాపూర్-రంగారెడ్డిపల్లి డబుల్ రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే టిఆర్ఆర్





దోమ జూలై 17 ( ప్రజా జ్యోతి ) : మండల పరిధిలోని దాదాపూర్ గ్రామంలో గురువారం నాడు గడిసింగాపూర్-రంగారెడ్డి పల్లి డబుల్ రోడ్డు పనులను పరిగి ఎమ్మెల్యే డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు మరియు నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టిఆర్ఆర్ మాట్లాడుతూ. గతంలో 2014 లో తాను ఎంఎల్ఏ గా ఉన్నపుడు సింగిల్ రోడ్డు ను ఇప్పుడు 75 కోట్ల రూపాయలతో గడిసింగాపూర్ నుండి రంగారెడ్డి పల్లి వరకు డబుల్ రోడ్డు పనులను ఈ రోజు ప్రారంభించడం ఆనందంగా ఉందని తెలిపారు. ఇదేకాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గం లో హామ్ పథకం ద్వారా ప్రతి గ్రామానికి బిటి రోడ్డు వేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా పరిగి నియోజకవర్గానికి ప్రధాన రహదారులు అయిన టువంటి పరిగి,షాద్నగర్,వికారాబాద్ రోడ్లను 4 లేన్ల రోడ్లు గా అభివృధి చేస్తున్నామని తెలిపారు. రాబోయేకాలంలో ప్రతి గ్రామానికి రోడ్డు వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో పరిగి నియోజకవర్గ దోమ మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డుల పంపిణీ



మోమిన్ పేట్. జూలై 17. ( ప్రజా జ్యోతి): అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందని మోమిన్ పెట్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గోవర్ధన్ తెలిపారు. మోమిన్ పేట మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు నేడు వికారాబాద్ జిల్లా సమీకృత కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా నూతన రేషన్ కార్డులను అందజేయడం జరిగిందని ఆర్ఐ గోవర్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులు జిల్లా మండల స్థాయి అధికారులు పౌర సరఫరాల శాఖ అధికారులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవం



ఎల్బీనగర్ జూలై 17 ప్రజా జ్యోతి ప్రతినిధి బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని తెలంగాణ చౌరస్తా వద్ద నూతనంగా నెలకొల్పిన ఏ.బి.ఫిల్లింగ్ స్టేషను ప్రారంభించిన మాజీ మంత్రి వర్యులు,మహేశ్వరం శాసనసభ్యులు శ్రీమతి .సబితా ఇంద్రారెడ్డి మరియు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు .దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో నిర్వాహకులు అయిలేని.యాదగిరి రావు,భీమ సాయికుమార్,నాయకులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి,సత్యంచారి,బిచేవేపల్లి వెంకటేశ్వం రావు,నర్సింహారావు,రవిముదిరాజ్,జక్కిడి రఘువీర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లను భూమి పూజ చేసి ముగ్గు వేసిన ఎంపీవో యాదయ్య సీనియర్ నాయకుడు హనుమంతు ముదిరాజ్



యాలాల్ జూలై 17 ప్రజా జ్యోతి యాలాల మండలం సంగం కూడదుఈరోజు సంగంఖుర్దు గ్రామములో ప్రజాపాలన భాగంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరై లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల కొరకు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యత్వం కలిసి భూమి పూజ చేసి ముగ్గు ఇవ్వడం జరిగిందని సీనియర్ నాయకులు హనుమంతు ముదిరాజ్%ు% రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ అనంతరం వారు మాట్లాడుతూ ప్రతిష్టాత్మంగా నిబంధన మేరకు నిర్మాణం జరిగేలా చూస్తామని అన్నారు విడుదల వారిగా నిధులు మంజూరు అవుతాయని తెలిపారు ఇల్లు లేని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తుందని తెలిపారు లబ్ధిదారులు పనులు ప్రారంభించుకొని తొందరగా పూర్తి చేయాలన్నారు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు పూర్తి చేయాలని పేర్కొన్నారు ఇట్టికార్యక్రమములు కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యనారాయణ,అంజిలయ్య, సుమన్,మాసప్ప, పాల్గొనడం జరిగింది

# డివిజన్‌లో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి

### కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

### ప్రజా సమస్యల పరిష్కారానికి వినాయక నగర్ కాలనీలో జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పర్యటించిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి



రాజేంద్రనగర్, జూలై 17 (ప్రజా జ్యోతి) డివిజన్‌లో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని మైలార్దేవపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవ పల్లి డివిజన్ పరిధిలోని వినాయక్ నగర్ నూతనంగా నిర్మించబోతున్న సిసి రోడ్డు పనులను, సాయిబాబా నగర్ కాలనీలో దెబ్బతిన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి జిహెచ్ఎంసి, హెచ్ఎం డబ్ల్యుఎస్ అధికారులతో కలిసి కార్పొరేటర్ తో కలిసి శ్రీనివాస్ రెడ్డి పర్యటించి, అదే విధంగా మిగిలివున్న సిసి రోడ్డు పనులకు నూతన ఎస్టిమే షన్లు వేసి విలు అయినంత త్వరగా పనులను ప్రారంభించే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. రానున్న బోనాల పండుగను దృష్టిలో ఉంచుకుని అమ్మవారి దేవాలయం పరిసర ప్రాంతాలలో ప్యాచ్ వర్క్ పెనులు మరమత్తు పనులు తదితర అన్ని పనులను త్వరగా ప్రారంభిం చాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూప్రజా సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేయడం జరుగు తుందన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్త కుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజలకు సమస్యలు తలెత్తితే సహించేది లేదన్నారు. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఒక ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఇంకా డివిజన్ పరిధిలో ఏమైనా సమస్యలు ఉంటే బస్తీవాసులు తన దృష్టికి తీసుకొని వస్తే అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించడానికి ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉంటారని కార్పొరేటర్ బస్తీ వాసులకు హామీ ఇచ్చారు.



ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు ఏఈ నరసింహ మూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, హెచ్ఎండబ్ల్యుఎస్ సూపర్ వైజర్ లోక్ నాథ్,నాయకులు శశిధర్ రెడ్డి, సంతంగౌడ్, భూషణ్, నర్సింగ్ ముదిరాజ్, లోకేషన్ , దత్తు భాయ్ బాబూలాల్ మన్మోహన్ రెడ్డి అశోక్ దేవేందర్ యాదవ్ రమేష్ అనిల్ చంపకలాల్ కావలి అనిల్, లోకేష్, బబ్లూ, ఏన్సు శంకర్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంచన్ పల్లి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు



పరిగి, జూలై 17 (ప్రజాజ్యోతి) :ఉపాధ్యాయులు అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత, వికారాబాద్ జిల్లా అంబేద్కర్ విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి మంచన్ పల్లి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు పరిగి పట్టణంలోని వారి నివాసంలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలో మాజీ కౌన్సిలర్ మీర్ తాహేర్ అలీ పాల్గొని మంచన్ పల్లి శ్రీనివాసకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పరిగి పట్టణానికి చెందిన ప్రముఖులు రాజకీయ నాయకులు మాట్లాడుతూ సామాజిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ సమస్య ఎక్కడుంటే నేను అక్కడ అంటూ, అన్ని వర్గాల వారి మెప్పు పొందుతూ, వికారాబాద్ జిల్లాలో కేంద్ర బిందువై మాలలను ఏకం చేస్తూ, అంబేద్కర్ వాదంతో అందరినీ చైతన్య పరుస్తున్న వ్యక్తి, ఉపాధ్యాయులు అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత, వికారాబాద్ జిల్లా అంబేద్కర్ విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి శ్రేయోభిలాషి అని మంచన్ పల్లి శ్రీనివాస్ ను కొనియాడారు.

# బాకారం గ్రామంలో ఘనంగా బోనాల పండుగ సంబరాలు

### అమ్మవారికి ఘటం సమర్పిస్తున్న గౌండ్ల కులస్తులు

### రంగారెడ్డి జిల్లా ఓబీసీ కన్వీనర్ ఎల్లని వెంకటేష్ గౌడ్





మొయినాబాద్ జూలై 17 (ప్రజా జ్యోతి) మొయినాబాద్ మండల పరిధిలోని బాకారం గ్రామంలోని పోచమ్మ తల్లి బోనాలు అంగరంగ



వైభవంగా గురువారం నాడు జరిగాయి, ప్రతి సంవత్సరం ఆషాఢ మాసంలో గ్రామ దేవతలకు బోనాలు సమర్పిస్తారు, పోచమ్మ మరియు మైసమ్మ తల్లి బోనాలు ప్రతి ఇంట భక్తి శ్రద్ధలతో నిర్వహించారు, ప్రతి ఇంటి నుంచి మహిళలు బోనాలు ఎత్తుకొని మహిళలు ఆలయానికి బయలుదేరారు, రంగారెడ్డి జిల్లా ఓబీసీ కన్వీనర్ ఎల్లని వెంకటేష్ గౌడ్ గ్రామంలో ఉన్న అమ్మవారికి ఘటం సమర్పించారు, శివశక్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, యువకుల కేరింతల మధ్య బోనాలు సమర్పించుకున్నారు, ఈ కార్యక్రమంలో బాకారం మాజీ సర్పంచ్ రాఘవరెడ్డి, నారాయణపురం మహేందర్ ముదిరాజ్, మాజీ వార్డు సభ్యులు కొత్తపల్లి తిరుపతిరెడ్డి, గ్రామ పెద్దలు మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,